గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 14-06-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-06-14 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-06-15 | 2024-06-16 | 2024-06-17 | 2024-06-18 | 2024-06-19 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 1.0 | 4.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.5 | 33.2 | 32.8 | 32.4 | 32.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.7 | 25.0 | 24.5 | 24.3 | 25.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 75 | 70 | 72 | 74 | 76 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 54 | 56 | 60 | 62 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 10 | 10 | 10 | 10 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 240 | 240 | 240 | 240 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 5 | 6 | 8 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి తేలికపాటి జల్లుల కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-33 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తుటకు ఇంకా సమయమున్నందున వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి. లోతు దుక్కులు చేసి విత్తనాన్ని సిద్ధపరచుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

నారుమడులు మరియు పిలకదశలో వున్నవరిలో ఆకుముడుత నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా□లీ□ నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు విశిష్ట, నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టేబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి. • ప్రస్తుతం నారుమడులు మరియు పిలక దశలో వున్న వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత పరిస్థితులలో టమోట పంటలో సూది పురుగు ఆకు ముడుత కలుగజేయడమే కాక కాయల పై సూది మొన రంధ్రాలు చేసి నష్టాన్ని కలుగజేసే అవకాశం వుంది. దీని నివారణకు ఎకరాకు 8 లింగాకర్ష బుట్టలు పెట్టాలి. క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |